

## పులివెందులలో రప్పా రప్పా బ్యాచ్ ఏమైంది? : బీటెక్ రవి

**పులివెందుల:** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీకి ఊహించిన దానికంటే ఎక్కువ మెజార్టీ వచ్చిందని ఆ పార్టీ పులివెందుల ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. రీ పోలింగ్ లో కూడా ప్రజలు కూటమి అభ్యర్థికే పట్టం కట్టారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ కు 11 సీట్లు వచ్చాయని... ఇప్పుడు పులివెందులలో 11 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారని తెలిపారు. గత ఐదేళ్లలో పులివెందులలో వైసీపీ కార్యకర్తలను జగన్ విస్మరించారని... వైసీపీ కార్యకర్తలు పులివెందులలో జగన్ ను బూతులు తిడుతున్నారని బీటెక్ రవి చెప్పారు. రీపోలింగ్ అడిగింది అవినాశ్ రెడ్డే అని... రీపోలింగ్ లో కూడా టీడీపీకే ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. జగన్ మాట్లాడితే గంగమ్మ జాతర, రప్పా రప్పా అంటున్నారని... పులివెందులలో రప్పా రప్పా బ్యాచ్ ఏమైందని ఎద్దేవా చేశారు.

జగన్ ను, అవినాశ్ ను తాను గౌరవించే మాట్లాడతానని... కానీ వారు తన గురించి అసభ్యంగా మాట్లాడతారని విమర్శించారు. జగన్ అహంకారం దించాలని, ఎన్నికల్లో సహకరిస్తామని వైసీపీకి చెందిన చాలా మంది నాయకులు తమకు చెప్పారని వెల్లడించారు. వైసీపీ కార్యకర్తలు తమతో చెప్పిన మాటలు వింటే జగన్ ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. ఐదేళ్లు తమతో పని చేయించుకుని పావలా కూడా ఇవ్వలేదని వైసీపీ వాళ్లు తనతో చెప్పారని... మీకు సహకరిస్తామని వాళ్లు తనతో చెప్పినప్పుడు తాను నమ్మలేదని... కానీ ఎన్నికల తర్వాత ఇప్పుడు వారి మాటలను నమ్ముతున్నానని చెప్పారు. జగన్ పై వైసీపీ కేడర్ కు కసి ఉందని అన్నారు.

## 108 అంబులెన్స్ సిబ్బంది ఔదార్యం

### రోడ్డు ప్రమాదాన్ని గుర్తించి కాపాడిన 108 సిబ్బంది




మర్రిపాడు (నవభూమి) న్యూస్: నెల్లూరు నుండి గౌరవరం వెళ్ళడానికి జాతీయ రహదారి పై ఉండే కంద్రిక నుంచి పొంగూరు మీదుగా కారులో వెళ్తున్న యం. ఉష (35)పావని(38)సి హేచ్ తనూష (16)యం నారాయణ (63)మర్రిపాడు మండలం పొంగూరు గ్రామ సమీపంలోని చెరువు కట్ట దగ్గర టర్నింగ్ పాయింట్ లో ప్రమాదవశాత్తు కారు పల్టీ కొట్టి అందులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులలో ఇద్దరికీ బలమైన దెబ్బలు తగిలి నిస్సహాయ స్థితిలో పడివున్నారు పొంగూరు గ్రామానికి ఓ కేసు విషయమై వెళ్లి పేషెంట్ ని తీసుకొని వస్తున్న 108 సిబ్బంది గ్రామానికి సమీపంలో ట్రన్నింగ్ పాయింట్ దగ్గర రోడ్డు ప్రక్కన కారు పడి పోయి ఉండడాన్ని గమనించారు వెంటనే ప్రమాదం జరిగిందని తెలుసుకొని కారు పక్కన దెబ్బలు తగిలి ఉన్న మహిళలకు వెంటనే ప్రాథమిక వైద్యం అందించి అదే వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు.108 వాహనం పైలెట్ షేక్ మస్తాన్, షేక్ షఖబుతుల్లా ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## దెందులూరు హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణకు పోలీస్ విశిష్ట సేవా పథకం అవార్డు ఎంపిక



**దెందులూరు ఆగస్టు 14 నవభూమి** :దెందులూరు పోలీస్స్టేషన్లోదెందులూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఎన్ .సత్యనారాయణ కు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పోలీస్ విశిష్ట సేవా పతకం అవార్డును ప్రకటించింది. నేరాలు నిరోధించడం, చాకచక్యంగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తుండటంతో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ దెందులూరు పోలీస్స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఎన్ సత్యనారాయణ ఎంపిక చేసింది. ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ చేతుల మీదగా ఈ అవార్డును అందుకొనున్నా రు ఈ సందర్భంగా దెందులూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివాజీ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ ను అభినందించారు.


## ఘనంగా దెందులూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి జన్మదిన వేడుకలు






దెందులూరు ఆగస్టు 14 నవ భూమి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, దెందులూరు సహకార సంఘం బ్యాంకు సొసైటీ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, దెందులూరు మండలం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ అలియాస్ మిల్లు బాబు , తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షులు మోత్కూరి నాని బాబు, తెలుగు యువత దెందులూరు మండల అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ తోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బీసీ సెల్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్, టిడిపి నాయకులు సంపంగి వేణుగోపాల తిలక్, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, మైనార్టీ సెల్ నాయకులు షేక్ జహీర్ అహ్మద్, సోషల్ మీడియా దెందులూరు అధ్యక్షులు మన్నెం స్వామి, తెలుగు యువత అధ్యక్షులు బూర్లే బాలకృష్ణ బాలు యాదవ్, దెందులూరు సొసైటీ కార్యదర్శి తో పాటు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పలువురు గారపాటి కొండయ్య చౌదరికి బొకే అను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, ఉప సర్పంచ్ బర్నాల అప్పారావు, కొటకల గణేష్, ఆకుల రామకృష్ణ, టిడిపి నాయకులు వెన్నమనేని రాజా, పూజారి రాజశేఖర్ పా ర్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కొండయ్య చౌదరి కిశుభాకాంక్షలు తెలిపారు.

## తుఫానుకు వర్షపు నీరు నిలవకుండా దోసపాడు పంచాయతీ చర్యలు





**దెందులూరు ఆగస్టు 14 నవ భూమి :** తుఫాన్ కారణంగా వర్షపునీరు నిలువ లేకుండా చూసేందుకు దెందులూరు మండలం దోసపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి డి ఆనంద్ కుమార్ చర్యలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పంచాయతీ అధికారి సూచనలు సలహాలతో తుఫాను వల్ల దోసపాడు గ్రామపంచాయతీ ప్రజలు ఇబ్బంది పడకుండా తెల్లవారుజాము నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అందుబాటులో ఉండి సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని వర్షపునీరు ఇళ్ల చుట్టూ నిలువ లేకుండా కాలువలో కి వర్షపు నీరు కాలువ లోకి మళ్లించే విధంగా పారిశుద్ధ్య కార్మికుల తో పనులు చేయించే కార్యక్రమాన్ని దోసపాడు పంచాయతీ కార్యదర్శి బి ఆనంద్ కుమార్ దగ్గరుండి పనులు చేస్తున్నారు

### ఘనంగా హర్ ఘర్ తిరంగా

# ఉద్యమంలా చేపట్టిన భాష్యం

## ఇంటింటా జాతీయ జెండా నినాదం








**ఆదోని,ఆగస్టు 14(నవభూమి ప్రతినిధి):** భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు గురువారం ఆదోని పట్టణంలో భాష్యం ప్రిన్సిపాల్ సురేంద్రబాబు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో జాతీయ జెండాతో ర్యాలీ చేపట్టారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు. ముందుగా పాఠశాల వద్ద దేశభక్తి గీతాలుఆలపించిన అనంతరం డీఎస్పీ బంగ్లా మీదుగా 25 మీటర్ల జాతీయ జెండాతో భారత్ మాతాకి జై అంటూ నినాదాలతో భారీ ఊరేగింపు విద్యార్థులచే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద మువ్వెన్నల జెండా ఎగురవేయాలని కోరారు. హర్ ఘర్ తిరంగా అనేది హింది వాక్యం అని, దీనర్థం ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం అని తెలిపారు. ఇది భారత ప్రభుత్వం చేపట్టన " అజాది కా అమృత్ మహోత్సవ్"లో భాగమైన ఒక జాతీయ ఉద్యమం అని తెలిపారు. ప్రజల్లో దేశభక్తి, జాతీయ గౌరవం పెంపొందించేందుకు, జాతీయ పతాకానికి సంబంధించిన నియమాలు, చరిత్ర, గౌరవం గురించి అవగాహన కల్పించడంలో భాగంగా ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా నిర్వహింపబడుతోందని ప్రిన్సిపాల్ సురేంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భార్గవ్ పవన్, హెచ్.ఎం. శిరీష, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### గోపీ లోలా.. నీ బర్త్ డేలో పడ్డాామురా!

# స్మార్ట్ కిడ్జ్‌లో కృష్ణాష్టమి సంబరాలు

## అబాల గోపాలులు..స్మార్ట్ కృష్ణులు





**ఆదోని,ఆగస్టు14(నవభూమి ప్రతినిధి):** శ్రావణమాసం వస్తే పండుగల సీజన్ ఆరంభమయినట్టే! ఈ నెలలోనే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కూడా నిర్వహిస్తూ ఉంటారు. శ్రీకృష్ణుడు జన్మించిన శుభదినమే జన్మాష్టమి. కృష్ణాష్టమి, గోకులాష్టమి, కృష్ణ జయంతి అని కూడా అంటారు. ఈ నేపథ్యంలోనే ఆదోని పట్టణంలో ముఖ్యంగా పాఠశాలల్లో ముందస్తు సంబరాలు చేసుకుంటున్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు సంబరాల్లో మునిగి తేలుతున్నారు. నిన్నటి వరకు చదువుకుంటున్న స్మార్ట్ కిడ్స్..నేడు చిన్నారి కృష్ణులు! విష్ణుమాయ చిన్నారి కృష్ణుడు ఉన్న గోకులం చుట్టూ ఆవరించినట్టు స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో చిన్నారుల లీలలు అలరించాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకల్లో భాగంగా స్మార్ట్ కిడ్స్ అందరూ క్రిష్ణ కిడ్స్‌గా మారిపోయారు. చిన్నారులు, విద్యార్థులు గోపికలు, శ్రీ కృష్ణుడు వేషధారణలో ముస్తాబయి సందడి చేశారు. వేడుకలు అంబరాన్ని అంటాయి. తల్లిదండ్రులు వర్షంలోనూ ఉత్సాహంగా తమ పిల్లలను ముస్తాబు చేసుకొని పాఠశాలకు తీసుకొచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. కొంతమంది చిలిపి కృష్ణుడు వేషం లో.. మరి కొంతమంది గోపికల వస్త్రధారణలో ..ఇంకొంత మంది దేవతల రూపాల్లో అలంకరించుకున్నారు. ఇక చెప్పేదేముంది. చిలిపి చిలిపి చేష్టలు..నృత్యాలు..ఆటపాటలతో సందడే సందడి. ఒకవైపు వర్షం కురుస్తున్నా కృష్ణుడి జన్మాష్టమి వేడుకల్లో సరదాగా సంబరాలు చేసుకున్నారు. తల్లిదండ్రులు సైతం పిల్లలతో కలిసి ఆడిపాడారు. పిల్లనగ్రోవిని బడ్డులో దోపుకొని, కొమ్ము,బూర, దూడలను అదిలించే బెత్తాన్ని చంకలో పెట్టుకొన్న కె.ప్రణవ చైతన్యరావు శ్రీకృష్ణుడి వేషధారణలో ముస్తాబయి అందరిని అబ్బురపరిచాడు. గోపికలంతా ఆడిపాడారు. శ్రీకృష్ణుని వేడుకలో తామేమీ తక్కువ కాదని నిరూపించారు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు. మేము సైతం అంటూ సంబరాల్లో పాల్గొన్నారు. సందడి చేస్తూ గడిపారు.

### అభివృద్ధి చెందుతున్న నగరాల్లో

# సమగ్ర అభివృద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ కీలకం

## జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, ఆగస్టు 14 నవ భూమి** :అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ కీలకమని జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు.గురువారం జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు అహుడా సెక్రటరీ రామకృష్ణ రెడ్డి తో కలిసి అనంతపురం హిందూపురం పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి, మరియు మాస్టర్ ప్లాన్,లేఔట్లు రిజిస్ట్రేషన్ స్కీమ్ (యల్ ఆర్ ఎస్) సంబంధించి సంభందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ కీలకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము

మెట్రోపాలిటన్ ప్రాంతాలు మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూల్స్, 2018 నిబంధనల ప్రకారం అనంతపురము-హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం మరియు గుత్తి పురపాలక సంఘం పరిధి యొక్క డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్లను రూపకల్పన చేయబడిదని దీని పై ప్రజా అభిప్రాయాల సేకరణ,పూర్తి అవగాహన కలిగించాలన్నారు. మాస్టర్ ప్లాన్ అనేది పట్టణాభివృద్ధికి దిశానిర్దేశం కల్పించే ప్రధాన పథకపత్రం. ఇది నివాస, పారిశ్రామిక, వాణిజ్య, మౌలిక, వినోద రంగాలలో అభివృద్ధి పథకాలను రూపొందిస్తూ, నగరానికి దీర్ఘకాలిక వ్యూహాన్ని నిర్దేశిస్తుందని, భూవినియోగం, రవాణా, రహదారి విస్తరణ, మౌలిక సదుపాయాల ప్రణాళిక, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలను కలిగి ఉండి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నగర రూపకల్పనకు దోహదపడుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మధ్య తరగతి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పట్టణాల పరిధిలో ప్రణాళిక బద్ధంగా సరసమైన ధరలకు టైటిల్ తో కూడిన రెసిడెన్షియల్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని, అందులో మౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.

ప్రభుత్వం ఇటీవల అనధికార లేఔట్లు మరియు ప్లాట్ల నియంత్రణ పథకం స్కీం క్రింద 2025 జూన్ 30 కంటే ముందు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మీ అనధికార లేఔట్లు, ప్లాట్లను 90 దినములలో తప్పక ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోని క్రమబద్దేకరణ చేసుకోవాలన్నారు. స్థల యజమానులకు ఉపశమనంగా ఓపెన్ స్పేస్ చార్జీలపై 50% సడలింపు వర్తించును. ఈ నియమాల ప్రకటన తేదీ నుండి 45 రోజుల్లో చెల్లిస్తే పెనాల్టీ చార్జీలపై 10% రాయితీ, 90 రోజుల్లో చెల్లిస్తే 5% రాయితీ వర్తింస్తోందని తెలిపారు.ఈ సమావేశంలో ప్లానింగ్ అధికారి ఇషాక్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు దుష్యంత్,హరీష్, రేవంత్ ప్రసాద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వేగేశన





**బాపట్ల - నవభూమి** : నేడు మాజీ సైనికుల కార్యాలయంలో జరుగు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు హాజరు అవుతున్నారని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు తెలిపారు.79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణం విజయలక్ష్మిపురం లోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో జరుగు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు విచ్చేస్తున్నారని తెలిపారు. మాజీ సైనికుల ఆధ్వర్యంలో జరుగు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో బాపట్ల పురప్రజలు, మాజీ సైనికులు మాజీ సైనికుల కుటుంబ సభ్యులు, దేశ ప్రేమికులు, రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలి అని కోరారు.

## గాలాయగూడెం సొసైటీ బ్యాంక్ డైరెక్టర్‌గా మండూరి బుజ్జి గోపాల్ ప్రమాణ స్వీకారం



**దెందులూరు ఆగస్టు 14 నవభూమి** : భారతీయ జనతా పార్టీ పూర్వ దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు, గాలాయగూడెం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మండూరి బుజ్జి గోపాల్ గాలాయగూడెం సహకార సంఘం బ్యాంకు సొసైటీ డైరెక్టర్ గా బ్యాంకు సొసైటీ అధ్యక్షుడు పూజారి వెంకటరత్నం నాయుడుతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ, మండల బిజెపి అధ్యక్షులు చీకటి లక్ష్మీ ప్రసన్న, భాజపా నాయకులు తోట ఆంజనేయులు తో పాటు పలువురు బ్యాంకు డైరెక్టర్గా ప్రమాణం చేసిన మండూరి బుజ్జి గోపాల్ కు బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జోగన్నపాలెం బ్యాంకు అధ్యక్షులుగా డాక్టర్ పసుమర్తి మధు డైరెక్టర్లుగా కామిరెడ్డి చౌదరి, రంగారావు





దెందులూరు ఆగస్టు 14 నవ భూమి : మండలంలోని జోగన్నపాలెం సహకార సంఘం సొసైటీ బ్యాంక్ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పసుమర్తి మధుబాబు రెండవసారి బ్యాంక్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటు డైరెక్టర్గా శ్రీరామ్ గ్రామానికి చెందిన కామిరెడ్డి ధర్మ చౌదరి, మేధిన రావు పాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ శిరిశోళ్ల రంగారావు మరో డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జోగన్నపాలెం రామారావు గూడెం మేదినరావు పాలెం శ్రీరామరం గ్రామం తో పాటు పలు గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నూతన కమిటీ చైర్మన్ డాక్టర్ పసుమర్తి మధు బాబు ,డైరెక్టర్ కామిరెడ్డి ధర్మ చౌదరి సిరిసిల్ల రంగారావు లకు బొకే లను పలువురు అంద చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## తుఫాను వలన వర్షపు నీరు నిలవ లేకుండా భీమడోలు పంచాయతీ చర్యలు



**దెందులూరు ఆగస్టు 14 నవ భూమి :** తుఫాన్ కారణంగా వర్షపునీరు నిలువ లేకుండా చూసేందుకు భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజ చర్యలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పంచాయతీ అధికారి సూచనలు సలహాలతో తుఫాను వల్ల భీమడోలు గ్రామపంచాయతీ ప్రజలు ఇబ్బంది పడకుండా తెల్లవారుజాము నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజా అందుబాటులో ఉండి సచివాలయ సిబ్బందిని , పారిశుద్ధ్య కార్మికులు లకు పలు సూచనలు సలహాలు ఇస్తూ పంచాయతీ పరిధిలో వర్షపునీరు ఇళ్ల చుట్టూ నిలువ లేకుండా కాలువలో కి వర్షపు నీరు కాలువ లోకి మళ్లించే విధంగా జెసిబీ తో పనులు చేయించే కార్యక్రమాన్ని భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజ దగ్గరుండి పనులు చేస్తున్నారు.





# అన్నదాత సంబరాలు.. ప్రతి రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

◆రైతులతో కలిసి వందలాది ట్రాక్టర్లతో అన్నదాత సంబరాలు

◆కార్యక్రమంలో పాల్గొని స్వయంగా ట్రాక్టర్ నడిపిన ఎరిక్షన్ బాబు.

సీఎం చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా 7 వేలు రైతుల ఖాతాలో జమ అయిన సందర్భంగా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాత సంబరాలు కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని స్వయంగా ట్రాక్టర్ నడిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నియోజకవర్గ రైతుల తరపున ధన్యవాదములు తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి వినుకొండ రోడ్డులోని ఏఎంసి. కార్యాలయం వరకు వందలాది ట్రాక్టర్ లతో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏఎంసి కార్యాలయంలో అన్నదాత సంబరాల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఎరిక్షన్ బాబు ప్రసంగించారు. కార్యక్రమంలో ఏఎంసి. చైర్మన్ చేకూరి సుబ్బారావు గారు, ఐదు మండలాల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న 50 రోజుల ఉపవాస పండుగలు



**దెందులూరు ఆగస్టు 14 నవభూమి :** బెయేర్షెబా మినిస్ట్రీస్ వారు గత కొన్ని రోజులుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 50 రోజుల ఉపవాస పండుగలు (నేటితో ఆగస్టు 15 శుక్రవారం) ముగిస్తున్నాయి. ఈ విషయమై బెయేర్షెబా మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ సాల్మన్ రాజు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఈ ఉపవాస పండుగలు నేటి తో ముగుస్తున్నాయని, ఈ ఉపవాస పండుగలకు అనేక ప్రాంతాల నుండి జనాలు క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారని, అనేకమైన శాపాల నుంచి విడుదల పొందారని తెలిపారు.అనేక ప్రాంతాల నుండి వచ్చిన దైవజనులు క్రైస్తవ విశ్వాసుల కొరకు ప్రార్థన చేశారని తెలిపారు. ఈరోజు ఆఖరి రోజున హెూసన్నా మినిస్ట్రీస్ నుండి ప్రముఖ దైవజనులు పాస్టర్ జాన్ వెస్లీ పాల్గొని ఆఖరిగా ముగింపు ప్రార్థన చేస్తారని తెలిపారు. ఈ ఉపవాస పండుగలలో బెయేర్షెబా మినిస్ట్రీస్ కు చెందిన 40 సంఘాల విశ్వాసులు పాస్టర్స్ పాల్గొని విజయవంతం చేశారని బ్రదర్ సాల్మన్ రాజు తెలిపారు. ఈరోజు ఆఖరి రోజు గనుక వచ్చిన ప్రతి ఒక్కరి కోసం ప్రేమ విందు ఏర్పాటు చేశామని బ్రదర్ సాల్మన్ రాజు తెలిపారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున ఉపవాస ప్రార్థనలో పాల్గొన్నారు.

## గాలాయగూడెం సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడిగా పూజారి వెంకటరత్నం నాయుడు ప్రమాణ స్వీకారం





**దెందులూరు ఆగస్టు 14 నవభూమి :** జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం దెందులూరు నియోజవర్గ అధ్యక్షులు గాలాయగూడెం గ్రామానికి చెందిన పూజారి వెంకటరత్నం నాయుడు గాలాయగూడెం సహకార సంఘం బ్యాంకు సొసైటీ బ్యాంకు సొసైటీ అధ్యక్షుడు గా పూజారి వెంకటరత్నం నాయుడుతో డైరెక్టర్లు మండూరి బుజ్జి గోపాల్ ,అక్కినేని కునేరావు కలిసి దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత, గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడిగా పూజారి వెంకటరత్నం నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, గారపాటి కొండయ్య చౌదరి, తాతా సత్యనారాయణ, బొప్పన సుధాకర్, కొనకళ్ల శివమణి గౌడ్, ఇప్పిలి వెంకటేశ్వరరావుఏనుగు రామకృష్ణ, తెలుగు యువత అధ్యక్షులు దోరేపల్లి రమేష్, పూజారి రాజశేఖర్, పూజారి ఠాగూర్ , నాయి బ్రాహ్మణ సాధికార సమితి జనరల్ నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరావు కొండ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దాల దయానంద రాజు,పాటు పలువురు బ్యాంకు అధ్యక్షులు లతో పాటు డైరెక్టర్ లకు బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన చైర్మన్ పూజారి వెంకటరత్నం నాయుడు, డైరెక్టర్ లు మండూరి బుజ్జి గోపాల్ అక్కినేని కూనే రావులకు పలువురు శుభాకాంక్షలు





**దెందులూరు ఆగస్టు 14 నవభూమి :** గాలాయగూడెం సహకార సంఘం సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పూజారి వెంకటరత్నం నాయుడు, డైరెక్టర్ లూగా బాధ్యతలు చేపట్టిన మండూరి బుజ్జి గోపాల్, అక్కినేని కూనే రావు లను గోపన్న పాలెం గ్రామం మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు, తోటరామకృష్ణ,దోరబాబు, గ్రామ టిడిపి అధ్యక్షుడు పూజారి శ్రీనివాసరావు, సాని గూడెం గూడెం గ్రామ మాజీ సర్పంచ్ ఊ శీను బాబు, వెన్నమనేని రాజా, తెలుగు అధ్యక్షుడు దోరేపల్లి రమేష్,పూజారి ఠాగూర్, గారపాటి కొండయ్య చౌదరి, ఇప్పిలి వెంకటేశ్వరరావు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దాల దయానందరాజు, పంచాయతీ కార్యదర్శి భాజీ. పంచాయతీ సిబ్బంది ఉన్నారు తోపాటు పలువురు బొకే అందజేసి తెలిపారు.

## పాలకొండను జిల్లాగా చేయండి

**పాలకొండ: ఆగస్టు 14 నవ భూమి**జిల్లాల పునర్విభజనకు సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం తొలి సమావేశం విజయవాడలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి పాలకొండ జిల్లా సాధన సమితి గౌరవాధ్యక్షుడు కనపాక చౌదరినాయుడు, సాధన సమితి జిల్లా ట్రెజరర్ సబ్బ నానాజీతో కూడిన బృందం హాజరై తమ సమస్యలను మంత్రివర్గ ఉపసంఘానికి తెలియజేసింది. పాలకొండ రెవెన్యూ డివిజన్‌ను కొత్త జిల్లా అయినా చేయాలి.. లేదా శ్రీకాకుళం జిల్లాలో అయినా కలపాలని విన్నవించింది.

# వివాహానికి హాజరైన వైయస్ జగన్

◆అభిమాన నేతను చూడడానికి భారీగా తరలి వచ్చిన వైసిపి శ్రేణులు ,అభిమానులు

◆ఘనంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు ప్రణయ్ రెడ్డి, సాహి రోహిత ల వివాహం

◆నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

వివాహానికి హాజరైన ప్రముఖులు









**అనంత పురం ఆగస్టు 14 నవ భూమి బ్యూరో**

మాజీ ఎమ్మెల్యే ఉరవకొండ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వై విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు ప్రణయ్ రెడ్డి, సాహిరోహిత లా వివాహం అనంతపురం నగరంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి వైసిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ముఖ్యమంత్రి గురువారం మధ్యాహ్నం తాడేపల్లి నుండి ప్రత్యేక హెలికాప్టర్లో అనంతపురం నగరానికి ఉదయం 11 గంటల 50 నిమిషాలకు చేరుకున్నారు. నగరంలోని సాక్షి కార్యాలయం సమీపంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. సాక్షి కార్యాలయ సమీపం నుంచి కాన్వాయ్ ద్వారా జిఎంఆర్ మైదానానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న వైసీపీ శ్రేణులు, అభిమానులు భారీ ఎత్తున హెలిపాడ్ వద్దకు చేరుకొని తమ అభిమాన నేత వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అభిమానులు వైసీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని చూడడానికి ప్రజలు అభిమానులు వేల సంఖ్యలో తరలి వచ్చారు. మధ్యాహ్నం ఒంటిగంటకు జిఎంఆర్ గ్రౌండ్ కు చేరుకొని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వైయస్ జగన్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని చూడడానికి అభిమానులు, వైసీపీ శ్రేణులు ఎగబడ్డారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని చూడడానికి అభిమానులు, వైసీపీ శ్రేణులు అపార్ట్మెంట్లు పైకి వెళ్లి వీక్షించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం ఉమ్మడి జిల్లా నుంచి పలువురు ప్రముఖులు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఆర్ కే రోజా రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి అంజద్ భాష అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రాం రెడ్డి మాజీ మంత్రి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ మాజీ ఎంపీతలారి రంగయ్య

మాజీ ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకట్రాం రెడ్డి, దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, గోరంట్ల మాధవ్

మడకశిర వైసిపి ఇన్చార్జ్ ఈరలకప్ప, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొ గటం విజయ భాస్కర్ రెడ్డిమాజీ గ్రంథాలయ చైర్మన్ ఎల్ ఏం మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, పల్లె రఘునాథ్ రెడ్డి, వైసీపీ నేతలు కాకజ్గర్ రిజ్వాన్, హిందూపురం వైసీపీ సమయకర్త దీపిక, వేణు, రాష్ట్ర మైనార్టీ నేత నదీమ్, మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, వైసీపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**వైయస్ జగన్మోహన్ రెడ్డి చూడడానికి పోటెత్తిన జనం**

మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ చూడడానికి అనంతపురం ఉమ్మడి జిల్లా నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో అనంతపురం నగరానికి వచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలనుంచి అపూర్వ ఆదరణ లభించింది. వైయస్ జగన్మోహన్ రెడ్డిని చూడగానే వైసీపీ శ్రేణులు, ఆయన అభిమానులు జై జగన్ అంటూ నినాదాలు చేశారు. కాబోయే ముఖ్యమంత్రి ,కాబోయే సీఎం అంటూ వైసిపి శ్రేణులు, అభిమానులు నినాదాలు చేశారు.

# పులివెందుల ప్రజలకు ఒకరోజు ముందే స్వాతంత్రం లభించింది

◆ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే ఫలితాలు ఇలాగే ఉంటాయి

◆మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంత పురం ఆగస్టు 14 నవ భూమి**

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం ఒక్క రోజు ముందుగానే పులివెందుల ప్రాంత ప్రజలకు పూర్తి స్వాతంత్రం లభించిందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు పేర్కొన్నారు. పులివెందుల,ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు మా రెడ్డి లతా రెడ్డి ముద్దుకృష్ణారెడ్డి గెలుపొందడం పై పులివెందుల ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ వారు ఈ విధంగా స్పందించారు. పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిందన్నారు. 40 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు తమ ఓటు హక్కు పొందే విధంగా పూర్తి స్వేచ్ఛ స్వాతంత్రం ఇప్పుడు వచ్చిందన్నారు. స్వేచ్ఛగా ఎన్నికల జరిగితే ఫలితాలు ఎలా ఉంటాయో ఈ ఫలితాల ద్వారా నిరూపణ అయిందన్నారు. రాష్ట్రంలో అరాచకాలు, దౌర్జన్యాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం కళ్లెం వేయడం వల్లే ఈరోజు పులివెందుల ప్రాంతంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల కొనసాగాయని రాష్ట్ర ప్రజల్లో నిరూపణ అయిందన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధిని చూసి పులివెందుల ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని చెప్పడానికి అందుకు ఈ ఎన్నికల్లో 11 మంది అభ్యర్థులుగా నామినేషన్లు వేశారని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నో దౌర్జన్యాలు ,అక్రమాలు భయభ్రాంతులకు గురిచేస్తూ టిడిపి అభ్యర్థులను స్థానిక ఎన్నికల్లో పోటీ చేయనీకుండా ఆ ఎన్నికల్లో అసలు టిడిపి పోటీ లేకుండా కేవలం వైసిపి అభ్యర్థులే పోటీలో ఉండేలా చేసి రిగ్గింగ్ చేసుకున్న విషయాలను గుర్తు చేసుకోవాలని వైసిపి నేతలకు సూచించారు. ఈరోజు కూటమి ప్రభుత్వం పులివెందుల నియోజకవర్గ ఓటర్లకు పూర్తి స్వేచ్ఛను కల్పించి ప్రజాస్వామ్యబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా స్వేచ్ఛ వాతావరణం లో ఎన్నికలు నిర్వహించిన కూటమి ప్రభుత్వానికి , రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు అక్కడ పోలీస్ ,జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి పులివెందుల ఓటర్లకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పులివెందుల ఒంటిమిట్టలో టిడిపి అభ్యర్థులు మా రెడ్డి లతా రెడ్డి ముద్దు కృష్ణారెడ్డి విజయానికి కృషిచేసిన కూటమి పార్టీల కార్యకర్తలకు , ఓటు వేసి గెలిపించిన ఓటర్లకు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## జగనన్నను కలసిన మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి





**అనంత పురం ఆగస్టు 14 నవ భూమి :**ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తనయుడు ప్రణయ్ రెడ్డి వివాహ వేడుకకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరైయారు. ఈ సందర్భంగా శింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి, మొక్కను అందజేశారు.

## ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకున్నారు:పల్లం సరోజిని



**బాపట్ల – నవభూమి :** పులివెందుల జడ్పిటిసి ఎన్నికల విజయం ప్రజా విజయం మూడు దశాబ్దాల తర్వాత ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని కూటమి ప్రభుత్వానికి అఖండ మెజార్టీ అందించటం జరిగిందని పల్లం సరోజిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పులివెందుల ప్రజలకు స్వాతంత్రం వచ్చిందని ప్రజల స్వేచ్ఛ వాయువును పీల్చుకోవటం జరిగింది అని ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వానికి గొప్ప విజయం అందించారన్నారు.గతంలో నామినేషన్లు వేయటానికే భయపడే పరిస్థితుల నుండి జగన్ అడ్డాలో టిడిపి ఘన విజయం సాధించటం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,మంత్రివర్యులు నారా లోకేష్ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకం అని, త్వరలోనే వైసీపీ జండా పీకేయడం ఖాయమని అన్నారు. ప్రస్తుత ప్రజాస్వామ్య బద్ధంగా పులివెందులలో జరిగిన ఎన్నికలలో టిడిపి అభ్యర్థి గెలవడం పట్ల, ఈ విజయం ప్రజల విజయం,కార్యకర్తల విజయం ఆమె తెలిపారు.

## పెద్దేరు జలాశయం ద్వారా 350 క్యూ సెక్కుల నీరు విడుదల



**మాడుగుల ఆగస్టు 15 నవ భూమి:** మండలం లోని జాలంపల్లి గ్రామం లో పెద్దేరు జలాశయం ద్వారా గురువారం తెల్లవారుజామున 350 క్యూ సెక్కుల నీటిని విడుదల చేసినట్లు జలాశయ ఏఈ సుధాకర్ రెడ్డి తెలిపారు.జలాశయం నీటి మట్టం 137 మీటర్లు కాగా గురువారం తెల్లవారుజామున 136.40 కి చేరడం తో స్పిల్ వే ద్వారా 250 , రాచకట్టు ద్వారా 50, ఆర్ ఎం సి ద్వారా 50 క్యూ సెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

## భాష్యం విద్యార్థుల హర్ ఘర్ తిరంగా ర్యాలీ





**ఎమ్మిగనూరు,ఆగస్టు 14 (నవభూమి న్యూస్):** భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ , సీఈఓ అనిల్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. నేడు జరగబోయే 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను వారి యొక్క త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ర్యాలీ భాష్యం స్కూల్ నుంచి ఎస్సార్ , సోమప్ప సర్కిల్ , గాంధీ విగ్రహం కూడలి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ మాచని కవిత మాట్లాడుతూ నేటి బాలులే రేపటి పౌరులని ప్రతి విద్యార్థిలో దేశభక్తి , దేశసేవ, దేశం పట్ల గౌరవం , విధేయత , అంకిత భావం ప్రతి పౌరుడు లో ఉండాలని , మనమంతా ఐక్యమత్యంతో ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఇందులో చాంప్స్ ఇంచార్జ్ అనురాధ గారు మరియు వైస్ ప్రిన్సిపల్ నాగరాజు, ఉపాధ్యాయ బృందం కూడా పాల్గొన్నారు .

## రాష్ట్ర లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్నకు సన్మానం

### శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్






**అనంత పురం ఆగస్టు 14 నవ భూమి :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత, లింగ బలిజ కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న నియమితులైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర లింగాయత్ బలిజ కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్నను ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తనకు లింగాయత్ లింగ బలిజ కార్పొరేషన్ చైర్మన్గా ఎంపిక కావడానికి ఎమ్మెల్యే సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత మాంసపు ఉత్పత్తుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు, టిడిపి నాయకులు, మహిళ నాయకురాలు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలోని మండూరు సహకార సంఘం బ్యాంకుని ఉత్తమ బ్యాంకుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా

### మండూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్



**దెందులూరు ఆగస్టు 14 నవభూమి :** రైతుల అభివృద్ధి సంక్షేమానికి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సహాయ సహకారాలతో మండూరు సహకార సంఘం బ్యాంకు ని జిల్లాలోనే ఉత్తమ బ్యాంకుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని నూతన మండూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన కొనకళ్ల శివమణి గౌడ్ అన్నారు. గురువారం మం

# ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులతో కలసి సంబరాలు

### 40ఏళ్ల తర్వాత ఆ ప్రాంతంలో ప్రజాస్వామ్యం కనిపించిందన్న దగ్గుపాటి



**అనంత పురం ఆగస్టు 14 నవ భూమి :** వైనాట్ పులివెందుల అని ముందే చెప్పామని.. అది ఈ ఎన్నికల్లో గెలిచి చూపించామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి గెలుపుపై నగరంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జడ్పీ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈ సంబరాలు జరిగాయి. బాణసంచా కాలుస్తూ డబ్బులు వాయిస్తూ టిడిపి శ్రేణులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 40 ఏళ్ల తర్వాత పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయన్నారు. ఇక్కడ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో ఈరోజు చూశారన్నారు. 40ఏళ్లుగా జగన్ రెడ్డి కుటుంబం అరాచకాలు చేస్తూ.. ఇక్కడ ఏకపక్షంగా విజయాల సాధిస్తోందన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లెం వేశారన్నారు. శాంతిభద్ర విషయంలో ఆయన ఎక్కడ రాజీపడరన్నారు. పులివెందుల ప్రాంతానికి ఒక్కరోజు ముందే స్వతంత్రం వచ్చినట్టు ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ గెలుపు వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఉన్నారన్నారు. కేవలం ఒక పులివెందుల, ఒంటిమిట్ట మాత్రమే కాకుండా కడప జిల్లాలో ఎక్కడ చూసినా తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లను వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్






**అనంత పురం ఆగస్టు 14 నవ భూమి బ్యూరో**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు.ఈ నెల 15 న జరుగనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎస్పీ రత్న, జేసి అభిషేక్ కుమార్..లతో కలసి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా మైదానంలో జరుగుతున్న పనుల గురించి ఆరా కలెక్టర్ తీశారు. వేదిక, డెకరేషన్, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్, సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు తెలియజేసే విధంగా వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ తగు సూచనలు జారీ చేశారు.శుక్రవారం (15వ తేది) ఉదయం 9 గంటలకు రాష్ట్ర బిసి, సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పాల్గొని జాతీయ పతాకావిష్కరణ గావిస్తారని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజలు, విద్యార్థులు, స్వాతంత్ర్య సమరయోధులు హాజరుకానున్న ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డిఇఓ కృష్ణయ్య, సమగ్ర శిక్ష పీడి దేవరాజ్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





**అనంత పురం ఆగస్టు 14 నవ భూమి :**అనంతపురం నగరంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధులు చెక్కులను అందజేసిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అనంతపురంలోని నిరుపేదలు అయినటువంటి అనేకమంది అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి వారికి నేనున్నాను మాట అని ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదలకు ఆర్థిక సహాయం కింద ఆరోగ్యం మెరుగుపరచుకోవడానికి పంపించి నటువంటి చెక్కులను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. బాధితులైన టి శేషు ,డి షమీర్ జై విశ్వ నాథ్ ప్రసాద్ , బాల రామప్ప కి కలిపి మొత్తం రూపాయలు 3,95,570 అందజేయడం జరిగినది. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా నారాయణ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.


## మాజీ ఎంపీ రామక్రిష్ణా రెడ్డికి ఘన నివాళి



**పెద్దపంజాణి నవ భూమి న్యూస్ ఆగస్టు 14:** పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలం మాజీ ఎంపీ కీ.శే. ఎన్. రామకృష్ణారెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు ఘన నివాళి అర్పించారు. వర్ధంతిని పురస్కరించుకొని ఆయన తనయులు పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డిలు వారి స్వగ్రామం కెలవాతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పని చేయండి

- పలు కార్పొరేషన్ల నూతన చైర్మన్ లకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన
- ఎమ్మెల్యే దగ్గుపాటితో నలుగురు చైర్మన్ల మర్యాదపూర్వక భేటీ
- అభినందలు తెలిపిన ఎమ్మెల్యే.. కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్లు





**అనంత పురం ఆగస్టు 14 నవ భూమి :**ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పని చేయాలని పలు కార్పొరేషన్ల నూతన చైర్మన్లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ప్రభుత్వం మూడు రోజుల క్రితం పలు కార్పొరేషన్లకు నూతన చైర్మన్లను ప్రకటించగా.. ఇందులో అనంతపురం జిల్లాకు చెందిన నలుగురికి చైర్మన్లుగా అవకాశం వచ్చింది. చైర్మన్ లుగా ఎంపికైన మాంసాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు, వీరశైవ లింగాయత, లింగ బలిజ కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ గడిపూటి నారాయణస్వామి, ఆరె కటిక ఫెడరేషన్ చైర్మన్ హరికృష్ణలు ఎమ్మెల్యే దగ్గుపాటితో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన చైర్మన్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వారంతా ఎమ్మెల్యేను వారు ఘనంగా సత్కరించారు. తమకు పదవులు వచ్చేలా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతర చైర్మన్లను ఎమ్మెల్యే దగ్గుపాటి సన్మానం చేశారు. ఎంతో మంది పోటీ ఉన్నా ప్రభుత్వం మీపై నమ్మకంతో ఈ పదవులు ఇచ్చిందని.. మీరు కూడా కష్టపడి పని చేసి ప్రభుత్వానికి మంచి తీసుకుని రావాలని ఎమ్మెల్యే సూచించారు. మీకు కేటాయించిన కులాలకు, విభాగాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పోలీస్ కవాతు మరింత సుందరంగా నిర్వహించాలి

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి







బాపట్ల - నవభూమి : పోలీస్ కవాతు రిహార్సల్‌ను సుందరంగా నిర్వహించారని, స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కవాతును మరింత సుందరంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి కవాతు బృందానికి తెలిపారు. గురువారం బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియం వద్ద జరిగిన పంద్రాగస్టు కవాతు సాధన ప్రక్రియను జిల్లా ఎస్పీ పరిశీలించారు. కవాతు నిర్వహణ, ఆడిటోరియంలో లోపల, వెలుపల తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా తీసుకోవలసిన చర్యల గురించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఏఆర్ డీఎస్పీ పి.విజయసారధి పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించి పోలీస్ కవాతు సాధనను నిర్వహించారు. ముందుగా సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్‌ను పరిశీలించారు. పెరేడ్ నిర్వహించే పోలీస్ సిబ్బంది, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారీ వర్షాల దృష్ట్యా ఎటువంటి ఆటంకాలు కలగకుండా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంను వేదికగా ఖరారు చేసినట్లు తెలిపారు. పోలీస్ కవాతు సాధన సుందరంగా నిర్వహించారని కొనియాడారు. కవాతు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ వ్యక్తిగత క్రమశిక్షణ పాటిస్తూ, ఐక్యతతో మరింత సుందరంగా పంద్రాగస్టు కవాతును నిర్వహించాలని సూచించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసే అతిథులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం కలిగి తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. శకటాలు వరుస క్రమంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, ఆడిటోరియం లోపల, వెలుపల ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి.విజయసారధి, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ ఆర్.రాంబాబు, ఆర్.ఐ లు షేక్.మౌలుద్దీన్, టి.శ్రీకాంత్, కవాతు సిబ్బంది పాల్గొన్నారు.

# 16 నెలలుగా నాపై చేయని కుట్రలంటూ లేవు

- ఎక్కడ ఏ వివాదం జరిగినా నా పేరే తీసుకొస్తున్నారు
- అనంతపురం నగరంలో వివాదాలపై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- నా పేరు మీద ఒక్క సెంటు భూమి కూడా కొనలేదు
- ఈ దుష్ప్రచారాలకు తగిన మూల్యం చెల్లించుకుంటారు



**అనంత పురం ఆగస్టు 14 నవ భూమి :** గత 16 నెలలుగా నాపై చేయని కుట్రలంటూ లేవని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గత కొన్ని రోజులుగా అనంతపురం నగరంలో వార్తల్లో నిలుస్తున్న భూ వివాదాలకు సంబంధించి ఆయన తీవ్రంగా స్పందించారు. నగరంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా నాతోపాటు నా కుటుంబ సభ్యులను లాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు నా పేరు మీద కానీ.. నా కుటుంబ సభ్యుల పేరు మీద కానీ ఒక్క సెంటు భూమి ఈ 14 నెలల కాలంలో కొనలేదన్నారు. చికెన్ షాపులు, వైన్ షాపులు, భూ కబ్జాలు అంటూ నిత్యం ప్రచారం చేయడమే కానీ..ఎక్కడ ఇందులో నిజం ఉందని.. నిరూపించలేకపోతున్నారన్నారు. అసలు ఈ వివాదాలు వెనక ఎవరున్నారన్నది అందరికీ తెలుసునన్నారు...

భూ వివాదాల్లో.. నా పేరు అనవసరంగా లాగారు

అనంతపురం నగరంలోని సాయి నగర్ లో అస్రా ఆసుపత్రి వివాదంపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందించారు. వాస్తవంగా మైనారిటీ కుటుంబం నాకు పరిచయం కూడా లేదన్నారు. ఈ భూ వివాదం లోకి నాతోపాటు నా బావమరిది పేరు ఎందుకు లాగారో అర్థం కాలేదన్నారు. చివరకు పోలీసులు అరెస్టు చేసిన తర్వాతే ఇందులో ఎవరున్నారన్నది తనకు తెలిసిందన్నారు. చెన్నే కొత్తపల్లి, కుంటిమద్ది ప్రాంతాలకు చెందినవారిని పోలీసులు అరెస్టు చేశారన్నారు. ఇందులో నాకు ఏంటి సంబంధం అని ఆయన నిలదీశారు. కానీ శ్రీనివాస్ చౌదరి అనే వ్యక్తి వారిని బలవంత పెట్టి నాతోపాటు నా బావమరిది పేరు చెప్పించారన్నారు. శ్రీనివాస్ చౌదరి అనే వ్యక్తి ఎవరు అన్నది అందరికీ తెలుసన్నారు. ఆర్యవైశ్యులకు సంబంధించిన భూ వివాదంలో కూడా నా పేరు లాగారన్నారు. వాస్తవంగా అది రాప్తాడు నియోజకవర్గ పరిధిలో ఉందన్నారు. ఇందులో ఒక సీనియర్ జర్నలిస్టు ఆర్యవైశ్య సంఘానికి చెందిన శబరిని రెచ్చగొడుతూ నా మీద స్పందించాలంటూ కుట్రలు పన్నినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు కూడా నా వద్ద ఉన్నాయన్నారు. అలాగే బుడబుక్కల వారి స్థలం వివాదం సంబంధించి కూడా తనకు ఎలాంటి సంబంధం లేదని.. ఇందులో అమర్నాథ్ చౌదరి అనే వ్యక్తికి సంబంధించిందిగా వచ్చిందన్నారు. ఇలా ఎక్కడా తనకు సంబంధం లేకపోయినా నా పేరు లాగుతున్నారని దగ్గుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్నేహ చికెన్ తో పాటు రేషన్ బియ్యం విషయంలో కూడా మా పేరు లాగారన్నారు. ఇందులో ఒక వ్యక్తి తమ బంధువు అని ప్రచారం చేశారని.. అయితే ఆ వ్యక్తిని తాను ఇప్పటివరకు మా ఇంటి మెట్లు కూడా ఎక్కనివ్వలేదని దగ్గుపాటి స్పష్టం చేశారు. స్నేహ చికెన్స్ ఆడియో వెనుక ఎవరున్నారనది నాలుగో పట్టణ పోలీసులే తేల్చారన్నారు. యాడికి, యల్లనూరు వంటి ప్రాంతాల్లో ఎవరికి బంధం ఉందో తెలుసన్నారు. నాకు భూకబ్జాలు కానీ లేదా ఇతర వ్యవహారాలతో ఎందుకు సంబంధం ఉంటుందని ప్రశ్నించారు. దేవుడు దయవల్ల ఆర్థికంగా బాగా ఉన్నానని.. పరిశ్రమలు కూడా నడుపుకుంటున్నానన్నారు. తన వద్ద 2000 మంది పనిచేస్తున్నారన్నారు. మొదటి నుంచి విలువలతో బ్రతుకుతున్నానని.. కానీ ఇప్పుడు ఇలాంటి ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. చివరకు నా ఇంట్లో ఉండే బావమరిది అశోక్ ను కూడా ఈ వివాదాల్లోకి లాగారన్నారు. ఏ సంబంధం లేకపోయినా అశోక్ పేరు బయటికి తీస్తున్నారన్నారు. చివరకు డ్రంక్ అండ్ డ్రైవ్ లో కూడా నా బంధువులు వసూలు చేస్తున్నారంటూ ప్రచారం చేస్తున్నారంటే వారు ఎంత నీచ స్థాయికి దిగజారారో అర్థమవుతుందన్నారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లాంటి వారితో కూడా నాపై ఆరోపణలు చేయించారన్నారు. రామకృష్ణ అంటే నాకు చాలా గౌరవమని... మంచి పరిచయాలు కూడా ఉన్నాయన్నారు. అయితే వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరో కొందరు చెప్పిన మాటలు విని ఇలా వ్యక్తిగతంగా విమర్శలు చేయడం సరికాదన్నారు. మీ పార్టీ వారిచేత కూడా విచారణ చేయించుకుని నేను తప్పు చేసి ఉంటే ప్రశ్నించవచ్చని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు...

## సేవలందించాలి - పేదలకు అండగా నిలవాలి

### ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు



**బాపట్ల - నవభూమి :** విపత్కర పరిస్థితుల్లో కాలవకట్లపై, ఉండడానికి కూడా సరైన నివాసాలు లేని గిరిజన కుటుంబాలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు అందించి పేదవారి ఆకలి తీర్చిన వారు అయ్యారని కర్లపాలెం మండల ఇంచార్జ్ ఎంపీడీవో అయినంపూడి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామంలోని లంక కాల్వ కట్ట పై నివసిస్తున్న గిరిజనులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఎడతెరిని వర్షాలకు పనులు లేక ఇబ్బంది పడుతున్న యానాదులకు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారన్నారు. వర్షాలతో ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు తమ వంతు సహకారం అందించడం, అభినందనీయమని ,అదేవిధంగా మరి కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు నిరుపేదలు ఉండే ప్రాంతాల్లో బాధితులకు సహాయం అందించాలని ఆయన కోరారు ఆపదలో ఉన్న వారి ఆదుకునే లక్ష్యంతో ఫ్రెండ్స్ అందరి సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, విన్నకోట శ్రీనివాసరావు, మద్దిబోయిన గోపి,బండి శ్రీనివాసరావు,యలవల శ్రీనివాసరావు,తన్నీరు గోపి,నందిపాటి శ్రీరామ్ సునీల్, బండ్రెడ్డి అంకమ్మరావు, కే రవి, కృష్ణారెడ్డి, భీమా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి గ్రామంలో వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం: డి.విశ్వరూప చారి





**మర్రిపాడు నవభూమి న్యూస్ :** బ్రాహ్మణపల్లి గ్రామంలో శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట డి. విశ్వరూప చారి ఆధ్వర్యంలో మహెూత్సవము జరిగింది ఈ మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా మఠాధిపతులు బ్రహ్మ శ్రీ వెంకటాద్రి స్వాముల రావడం చాలా సంతోషమని ఆయన అన్నారు అదేవిధంగా కార్యక్రమమునకు నెల్లూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు శ్రీ అగరా సుబ్రహ్మణ్యం రావడం మా గ్రామంలో బ్రహ్మంగారి విగ్రహ ప్రతిష్ట చేయడం ఆనందమని ఆయన అన్నారు ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీ శానంపూడి సుబ్బనా చారి సంఘ సభ్యులు శానంపూడి నారాయణ చారి మరియు బృగుమల్ల పవన్ కుమార్, దేవర ధర్మకర్తలు దోడ్డోజు విశ్వరూప చారి మరియు పరబ్రహ్మచారి, వేద పండితుల బ్రహ్మశ్రీ అప్పసముద్రం వెంకట శేషయ్య ఆచార్యులు మరియు వేదపండితులు బ్రహ్మశ్రీ డోడ్డోజు గంగాధరాచారి తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో నూతన ఖాదర్ భాష అనాధ వృద్ధాశ్రమం ప్రారంభం





**చీమకుర్తి, ఆగస్టు 14 (నవ భూమి)** చీమకుర్తిలో కొత్తగా నిర్మించిన ఖాదర్ భాష అనాధ వృద్ధాశ్రమం దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి వృద్ధాశ్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు డాక్టర్ మెరుగు నాగార్జున, డాక్టర్ జో వాహోర్, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ గఫర్, చీమకుర్తి జడ్పీటీసీ వేమ శ్రీనివాసరావు, టెస్ట్ చైర్మన్ డాక్టర్ షేక్. ఖాదర్ భాష పాల్గొన్నారు.సామాజిక సేవలో ముందుండే డాక్టర్ షేక్ ఖాదర్ భాష నూతన వృద్ధాశ్రమాన్ని స్థాపించినందుకు అందరూ అభినందనలు తెలియజేశారు. ఈ వృద్ధాశ్రమం ద్వారా నిరాశ్రయ వృద్ధులు, అనాధులకు ఆశ్రయం, ఆహారం, వైద్య సాయం వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు ఖాదర్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు పాల్గొన్నారు.

